

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సోమవారం రాత్రి ఉప్పల్ రింగ్‌రోడ్డులో మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోకు హాజరైన పార్టీ శ్రేణులు, ప్రజలు

# బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్..

**మంత్రి కేటీఆర్ రోడ్ షోకు భారీ స్పందన..**
**తరలివచ్చిన పార్టీ నేతలు, ప్రజలు**
**'ఉప్పల్'ను అభివృద్ధి చేశాం.. ఇంకా చేస్తాం..**
**అభ్యర్థి బండారిని భారీ మెజార్టీతో గెలిపించండి : మంత్రి**

ఉప్పల్ జోన్ బృందం, నవంబర్ 20: ఉప్పల్ రింగ్‌రోడ్డు కూడలిలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సోమవారం సాయంత్రం నిర్వహించిన తారకరాముని రోడ్ షో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. మంత్రి కేటీఆర్ రోడ్డు షోకు ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్, నాచారం, మల్లాపూర్, హెచ్‌బీకాలనీ, కుషాయిగూడ, కాప్రా ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. కేటీఆర్ తన ప్రసంగంలో ఓ వైపు హైదరాబాద్ నగరం ఘనతను వివరిస్తూనే, బీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పేర్కొంటూ మూడవ సారి మళ్లీ గెలిపిస్తే నగరాన్ని ఇంకా బాగా అభివృద్ధి చేస్తా మని హామీ ఇచ్చారు. రోడ్‌షోకు హాజరైన అశేష ప్రజానికాన్ని చూసిన కేటీఆర్ స్పందిస్తూ ఇంతమందిని చూస్తే ఉప్పల్‌లో ఎలాంటి పోటీ లేకుండానే బీఆర్ఎస్‌గెలిచిపో యినట్టేనని అన్నారు. మెట్రోరైలును ఈసీఐఎల్, కాప్రాకు పొడిగిస్తామని అన్నారు. ఇంకా తన ప్రసంగంలో ఉప్పల్‌ను ఎంతగానో అభివృద్ధి చేశాం, ఇంకా చేయాల్సి ఉంది.. తప్పకుండా చేస్తామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను, స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌లను మెరుగు పర్చుకుందామని, పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉప్పల్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సౌభాగ్య లక్ష్మి పథకాన్ని అమలు పరుస్తామని, తెల్లరేషన్ కార్డు దారులకు సన్న బి య్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఉప్పల్‌లో మూసీ సుందరీకరణ పనులు కొనసాగాలన్నా, ఐటీ కంపెనీలు రావాలన్నా, రూ.కోట్లాది అభివృద్ధి పనులు కొనసాగాలన్నా ఈ నెల 30న పెద్ద ఎత్తున ప్రజలు ఓటింగ్‌లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

## అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించండి

**ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**
**ముమ్మరంగా సాగుతున్న ప్రచారం..**



నాచారం హెచ్‌ఎంటీనగర్‌లో పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, నవంబర్ 20 : అభివృద్ధికి కేరాఫ్ అయిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాచారంలో హెచ్‌ఎంటీ నగర్ వేంకటేశ్వ రస్వామి దేవాలయంలో పూజలనంతరం ప్రచారం నిర్వహించారు. పార్టీ నేత సాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఎలా ఉండేదో తెలంగాణ సాధించిన తర్వాత ఇప్పుడు ఎలా ఉందో గ్రహించాలన్నారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలన్నారు.

***రామంతాపూర్ డివిజన్‌లో ..***

రామంతాపూర్ డివిజన్, రాజేంద్రనగర్‌లో సోమవారం బీఆర్ఎస్ నేతలు సీమ అశోక్, వేముల చిన్న ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ రూపొందించిన మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బండారి లక్ష్మారెడ్డిని గెలిపించడం వల్ల ఉప్పల్ నియోజకవర్గం అన్ని రం గాల్లో అభివృద్ధి జరగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ పోకల మహేశ్, జంగ య్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

***చర్లపల్లిలో ఇంటింటి ప్రచారం..***


చర్లపల్లి, నవంబర్ 20 : చర్లపల్లి డివిజన్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో అన్ని వర్గాలవారు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ప్రకటిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఇందిరాగృహకల్ప కాలనీ, తదితర ప్రాం తాల్లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండా రి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ప్రచారం చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజు గౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గిరిబాబు, సార అనిల్, కొమ్ము సురేశ్, సా నెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, ఆనంద్ రాజుగౌడ్, ఎంకిరాల నర్సింహా, ధనుంజయ్యగౌడ్, బాల్‌రాజు, మురళి, పాండు, సోమయ్య, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, నజీర్, సయ్యద్ అలీ, పుష్పలత, నవనీత, సత్తమ్మ, లలిత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు

చర్లపల్లి, నవంబర్ 20: కులం పేరుతో దూషించిన కాంగ్రెస్ నాయకుడిపై కుషాయిగూడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. కాప్రా సర్కిల్ పరిధిలోని వంపుగూడ నివాసి పత్తి కుమార్ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఏఎస్‌రావునగర్ డివిజన్, కమలానగర్‌లో ఈ నెల 18న కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి తన అనుచరులతో కలిసి పత్తి కుమార్ హాజరయ్యారు. కాగా, నియోజకవర్గంలో నిత్యం నిర్వహించే ప్రచారానికి రావడం లేదంటూ ఆగ్రహానికి గురైన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు చిలుముల శ్రీనివాస్‌రెడ్డి(45) అసభ్య పదజాలంతో దూషిస్తూ సమావేశం నుంచి వెళ్లిపోవాలంటూ పత్తి కుమార్‌ను ఆదేశించాడు. దీంతో పత్తికుమార్ సమాధానమిస్తూ.. ఈ నెల 24న తన కూతురు వివాహం ఉన్నదని, పెండ్లి పనులతో ప్రచారంలో పాల్గొనలేకపోతున్నానని చెప్పాడు. అయినా, శ్రీనివాస్‌రెడ్డి తన ధోరణి మార్చుకోకపోవడంతో మేడ్చల్ జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, ఇతర సీనియర్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు సోమవారం చిలుముల శ్రీనివాస్‌రెడిపై ఐపీసీ 504, వివిధ సెక్షన్లు, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

మల్లాపూర్, నవంబర్ 20 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇందిరానగర్ ఆటో స్టాండ్ సభ్యులు సోమవారం కార్పొరేటర్ , డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి నీలంరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భం గా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పానుగంటి ఉపేందర్, నాగలక్ష్మి, నర్సింహ, పంగ రాజు, కృష్ణ, సంపత్, విజయ్‌గౌడ్, రవికుమార్, బొండాల కుమార్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## కాప్రా డివిజన్‌లో ప్రచారం

కాప్రా, నవంబర్ 20: కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచా రం ఓ వైపు, మరో వైపు మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్ రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.కే.బద్రుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సాయిబాబానగర్, సాయిరాంనగర్ కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే, మున్ముందు కేసీఆర్ రాష్ట్రంలో కొత్తగా చేపట్టబోయే పథకాల పట్ల వారు అవగాహన కలిగించారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మె జారిటీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

